క్లుప్తంగా

బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్: బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని వేగవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు అన్నారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అనంతరం మాజీ ఎంపీ బీబీ పాటిల్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. బీజేపీ నాయకులు దేవేందర్, బాలకిషన్, రాములు, సతీష్, రాజేష్ తదితరులున్నారు.

సీఎస్ఐ చర్చిలో క్విజ్ పోటీలు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో గురువారం క్విజ్ పోటీలను నిర్వహించారు. మెదక్ చర్చి నిర్మించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా బైబిల్ క్విజ్ పోటీలు పెట్టారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాజశేఖర్, అనూప్, ఏసుదాస్, ప్రభుదాస్ తదితరులున్నారు.

స.హ. చట్టం ద్వారా అన్ని వివరాలు పొందవచ్చు



ఎల్లారెడ్డి: సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వివరాలను పొందవచ్చని స.హ. చట్టం జిల్లా సలహాదారుడు లింగమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ సావిత్రి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ఐడీ కార్డుల పంపిణీ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): బంజరతండా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సత్యనారాయణ మూర్తి మండలకేంద్రం గోపాల్‌పేట హైస్కూల్‌లోని విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా ఐడీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట్రాంరెడ్డి, కొన బాన్సువాడ పాఠశాలకు చెందిన ఎల్‌ఎఫ్ ఎల్ హెచ్‌ఎం రాజశేఖర చౌదరి, పీడీ సభాత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



లింగంపేట(ఎల్లారెడ్డి): ముంబోజీపేటలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల పశువైద్యాధికారి హనా జోనస్ తెలిపారు. ఈ సందర్భంగా 265 గేదెలు, 56 ఆవులకు గాలికుంటు టీకాలు వేసినట్లు తెలిపారు. అనంతరం పశువులకు వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పశువైద్య సహాయకులు రవి, గోపాల మిత్రలు ఎజాస్, రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు, రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బీబీపేట: తుజాల్‌పూర్ గ్రామ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అందె స్వామి, ఉపాధ్యక్షుడిగా అందె నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా అందె బాబు, కోశాధికారిగా అందె ఆనంద్ కుమార్, ప్రచార కార్యదర్శిగా అందె నరేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అందే ప్రశాంత్, రాకేష్, మధు, బాబు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన



బీబీపేట: మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద దీపావళి పండుగను పురస్కరించుకొని ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు ఎడ్ల బండ్లు, బోనాలను ఊరేగించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



లింగంపేటలో టపాసులు కాలుస్తున్న చిన్నారులు, పెద్దలు



రాజంపేటలో ..

మిన్నంటిన సంబురాలు

వెలుగుల పండుగ దీపావళి సంబురాలు గురువారం జిల్లాలో మిన్నంటాయి. పండుగను పురస్కరించుకుని లక్ష్మీ పూజలు చేశారు. అనంతరం చిన్నారులు, పెద్దలు టపాసులు పేల్చి ఉత్సాహంగా గడిపారు. పండుగ అనంతరం శుక్రవారం కూడా దీపావళి సంబురాలు కొనసాగాయి. ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పలుచోట్ల టపాసులు పేల్చే సమయంలో చిన్న చిన్నగా చేతులు కాలిన ఘటనలు చోటుచేసుకున్నాయి. వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో దీపావళి సంబురాలు జరుపుకున్నారు. అలాగే ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ కుటుంబసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి దీపావళి జరుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గోపాల్‌పేటలో ఉత్సాహంగా టపాసులు కాల్చుతున్న చిన్నారులు



దోమకొండలో..



హైదరాబాద్‌లో పూజ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు



బాన్సువాడలో.. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్



బోర్లంక్యాంపులో టపాసులతో కుటుంబసభ్యులు



మద్నూర్‌లో.. యువతులు



ఎల్లారెడ్డిలో ..



జిల్లా కేంద్రంలో ..

కొనుగోలు కేంద్రాల్లో తూకాలు ప్రారంభించాలి



తాడ్వాయిలో తహసీల్దార్ రహీముద్దీన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న బీకేఎస్ నాయకులు



గాంధారిలో తహసీల్దార్ సతీష్ రెడ్డికి ..



రాజంపేటలో తహసీల్దార్ అనిల్ కుమార్‌కు..



దోమకొండలో తహసీల్దార్ సంజయ్‌రావుకు..

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే తూకాలు ప్రారంభించి, ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని శుక్రవారం భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో స్థానిక తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చారు. అనంతరం బీకేఎస్ నాయకులు మాట్లాడుతూ..వరి కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. అలాగే రైతులకు సరిపడా టార్పాలిన్లు ఉచితంగా ప్రభుత్వమే అందించాలని కోరారు. రైతులు పండించిన అన్ని రకాల వడ్లు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలన్నారు. తూకం వేసిన 24 గంటలలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమయ్యేలా చూడాలని, హమాలీ డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ డబ్బులు ఎగ్గొట్టేందుకు కొనుగోలు కేంద్రాల్లో తూకాలు ప్రారంభించటం లేదని విమర్శించారు. తూకాలు ఆలస్యం కావడంతో రైతులు దళారులకు విక్రయించి నష్టపోతున్నారని వెల్లడించారు.



కామారెడ్డిలో తహసీల్దార్ జనార్దన్‌కు..



నాగిరెడ్డిపేటలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు..



మాచారెడ్డిలో తహసీల్ సిబ్బందికి..



లింగంపేటలో తహసీల్దార్‌కు..

'డబుల్' నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్: డబుల్ బెడ్‌రూంలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూంల వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

లింగంపేట(ఎల్లారెడ్డి): మహాత్మా జ్యోతిభా పూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచినందుకు శుక్రవారం విద్యార్థులు, సిబ్బంది సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రిన్సిపాల్ మంజుల, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రానికి సమీపంలోని అయ్యప్ప స్వాముల సన్నిధానాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సందర్శించారు. సన్నిధానికి ప్రహరి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రహరీకి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వారు ఎమ్మెల్యేకి విన్నవించారు. ప్రహరీ నిర్మాణం కోసం అయ్యే ఖర్చు వివరాలు అందించాలని ఎమ్మెల్యే వారిని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మండ్లు స్వామి, విఠల్ గురుజీ, రమేశ్, అముల్, డిష్‌రాజు, నాందేవ్, రమేశ్, దత్తు, చిన్న తదితరులున్నారు.

ప్రారంభమైన కుటుంబ సభ్యుల నిర్ధారణ



మొగులాన్‌పల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్



శెట్పల్లిలో .. ఎంపీడీవో నరేశ్



బీబీపేటలో..



దోమకొండలో..

సాక్షి నెట్‌వర్క్: సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లాలో ప్రారంభించారు. ఈ నెల 3 వరకు ముందుగా కుటుంబ సభ్యులను నిర్ధారిస్తూ వారి ఇళ్లకు స్టిక్కర్‌లను అతికిస్తున్నారు. 6 నుంచి సర్వే నిర్వహించనున్నారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో వైద్యసిబ్బందితో కలిసి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్‌లు సర్వేలో పాల్గొన్నారు. ఉన్నతాధికారులు సర్వేను పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సూచించారు. అంతకుముందు సర్వే చేయడానికి కావలసిన సామగ్రిని ఎన్యుమరేటర్లకు అందించారు.



భిక్కనూరు మండలం అంతంపల్లిలో..



గాంధారిలో సర్వే సామగ్రిని అందజేస్తున్న డీఎల్‌పీవో సురేందర్, ఎంపీడీవో రాజేశ్వర్



నాగిరెడ్డిపేటలో.. ఎంపీడీవో ప్రభాకరచారి

ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి



బాన్సువాడలో ఇందిరకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



రామేశ్వర్‌పల్లిలో..

బాన్సువాడ: మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేమని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ తాడ్కోల్ చౌరస్తా ఆమె పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పాటు పడిన మహా నాయకురాలు ఆమె అని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఖలేక్, అసద్, కృష్ణారెడ్డి, నార్ల రవీందర్, ఎజాస్, బాబా, తదితరులున్నారు.

భిక్కనూరు: భిక్కనూరు, రామేశ్వర్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ వర్ధంతిని జరిపారు. విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యం, నేతలు బల్యాల సుదర్శన్, వినోద్‌గౌడ్, నాగారి రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాం వెంకటేశ్, సిద్దగౌడ్, సాజిద్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు



జిల్లా పోలీసు కార్యాలయంలో..

కామారెడ్డి క్రైం: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ పటేల్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు.

ఆర్ట్స్ కళాశాలలో ..

కామారెడ్డి అర్బన్: స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్, విద్యార్థులు, అధ్యాపకులతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.కిష్టయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు వి.వెంకటేశ్వర్లు, జి.చంద్రశేఖర్‌గౌడ్, బి.శారద, అధ్యాపకులు సుధాకర్, రాములు పాల్గొన్నారు.



వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దుర్కి పాఠశాల విద్యార్థులు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): దుర్కి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మేరా యువ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఎస్సై వెంకట్ రావు, వాలంటీర్ సునీల్ రాథోడ్,విద్యార్థినిలు పాల్గొన్నారు.



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

సంక్షిప్తం

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



నిజాంసాగర్: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. సోయా పంట ఎకరాకు పది క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని కోరానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించానన్నారు.

నూతన రేషన్ షాపు ప్రారంభం

రాజంపేట: మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన 2918005 నెంబర్ గల రేషన్ షాపును శుక్రవారం తహసీల్దార్ అనిల్ కుమార్ ప్రారంభించారు. డీలర్ నాయిని రాధ శ్రీనివాస్, ఆర్ఐ ముజుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ సరిత, డీలర్ల యూనియన్ అధ్యక్షుడు బాల్రాజ్, డీలర్ ముంతాజ్ అలీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం..

భిక్కనూరు: జంగంపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్ గొండ్ల సిద్దరాములు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.

అడ్లూర్ ఎల్లారెడ్డిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విండో చైర్మన్ సదాశివ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అడ్లూర్ ఎల్లారెడ్డిలో విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ పైడి జానకి జనార్దన్, విండో సీఈవో భైరయ్య, వైస్ చైర్మన్ పశుపతి, విండో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ప్రారంభించారు. రూ. 2 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. నాయకులు ఎల్లమయ్య, రఫీక్, రామాగౌడ్, అశోక్, కాడ రవి, కిరణ్, ప్రసాద్, రవి, సందీప్, ఏదుల్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

రేపు సరంపల్లిలో సత్యసాయిసేవా సమితి గ్రామసేవ

కామారెడ్డి అర్బన్: సత్యసాయిబాబా 99వ జయంతి సందర్భంగా సత్యసాయి యువజన విభాగం ఆధ్వర్యంలో 3న ఉదయం 9 గంటలకు పట్టణ పరిధిలోని సరంపల్లిలో గ్రామ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి తెలిపింది. గ్రామ సేవలో భాగంగా పల్లకీసేవ, బాలవికాస్, భజన, ఇతర సేవా కార్యక్రమాలుంటాయని సమితి పేర్కొంది.

రోబోటిక్ శిక్షణలో సత్తా చాటాలి

మాచారెడ్డి: విద్యార్థులు రోబోటిక్ శిక్షణలో సత్తా చాటాలని పాల్వంచ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోహం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోబోటిక్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 130 మందికి శిక్షణ ఇవ్వగా అందులో 25 మంది విద్యార్థులు నిరంతర శిక్షణకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వివరించారు. సోహం ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఉన్నారు.